ప్రజాశక్తి

శనివారం 1 ఏప్రిల్ 2023

5

అల్లూరి సీతారామరాజు



వైద్య బృందం పర్యటన



రికార్డులు పరిశీలిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి -పెదబయలు రూరల్: ఇటీవల కాలంలో వరుస మరణాలు సంభవించిన కుంతర్ల పంచాయతీ కిండలం గ్రామాన్ని శుక్రవారం కేజిహెచ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ బృందం సందర్శించింది. ఇంటింటి సందర్శించి 53 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 23 మందికి వయసుతో సంబంధం లేకుండా బిపి ఉన్నట్లు నిర్ధరణ చెప్పారు. ఏడుగురు మరణాలు సహజ మరణాలేనని వైద్యులు తెలిపారు.గ్రామంలో మూఢనమ్మకాలతో వైద్య పరీక్షలు చేసుకొనడానికి ముందుకు రాలేదని చెప్పారు.ఆహారపు అలవాట్లలో అధికంగా ఉప్పు వాడుతున్నట్లు వైద్య బందం తెలిపారు.చనిపోయిన వారిలో హైబీపీ ఉండడంతతోనే బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని తెలిపారు.ఊపిరితిత్తుల వ్యాధితో కూడా మరణించినట్లు నిర్ధారణ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగాధరం, కేజిహెచ్ ప్రొఫెసర్ సింధూర, అసిస్టెంట్ ప్రొఫెసర్ కృష్ణారావు, జిల్లా మెడికల్ సూపరింటెండెర్ శంకర్ ప్రసాద్ పాల్గొన్నారు.

బోయ/వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చొద్దంటూ..

గర్జించిన ఆదివాసీలు

- అల్లూరి జిల్లాలో బంద్ విజయవంతం
- నిలిచిన ఆర్‌టిసి బస్‌లు, వాహనాలు
- మూతపడిన కార్యాలయాలు, షాపులు
- గ్రామగ్రామానా ర్యాలీలు, రాస్తారోకోలు



పాడేరులో ర్యాలీ చేపడుతున్న నాయకులు



అనంతగిరిలో మాట్లాడుతున్న జెడ్‌పిటిసి గంగరాజు

బోయ/వాల్మీలకు ఎస్టీ జాబితాలో చేరుస్తూ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని నిరసిస్తూ శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లాలో బంద్ విజయవంతమైంది. అన్ని మండలాల్లో బందును నిర్వహించి గిరిజనులు తమ ఐక్యతను చాటి చెప్పారు. ఏపీ గిరిజన సంఘం, ఆదివాసీ జేఏసీ, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం, పలు పార్టీల ఆధ్వర్యంలో ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టారు.ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచి పోయాయి. హెూటల్లు, వర్తక వాణిజ్య సంస్థలన్నీ మూతపడ్డాయి.

ప్రజాశక్తి-యంత్రాంగం

పాడేరు:గిరిజనుల నిరసన ధ్వనులతో పాడేరు హెూరెత్తింది. ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని గిరిజనలు పెద్ద పెట్టున నినదించారు. పాడేరు పట్టణంలో సాయంత్రం వరకు నిరసన ర్యాలీలు కొనసాగించారు. రోడ్డుపై బైఠాయింపులు, వంటావార్పుతో ఆదివాసీలు నిరసన చేపట్టారు. సీఎం డౌన్‌డౌన్ అంటూ ఆదివాసీలు తమ నిరసనలు వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే ఎంపీలు తమ వైఖరి స్పష్టం చేయాలని ఆదివాసీలు డిమాండ్ చేశారు.ఏపీ -గిరిజన సంఘం-ఆదివాసి-జేఏసీ వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, సచివాలయం సంఘాల ఆధ్వర్యంలో మన్యంలో చేపట్టిన బంద్ విజయవంతగా నిర్వహించారు.

పాడేరు టౌన్:హుకుంపేట మండలం గూడ గ్రామంలో గిరిజనులు మోకాళ్లపై అర్ధనగ్న ప్రదర్శన చేపట్టి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నేత పి.అప్పలనర్స మాట్లాడుతూ, రాజ్యాంగం తమకిచ్చిన హక్కులు, చట్టాలను కాలరాయొద్దని, ఇతర కులాలను ఎస్‌టి జాబితాలో చేర్చాలంటూ అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇతర కులాలను షెడ్యూల్డ్ ట్రైబ్ (ఎస్ టి) జాబితాలో చేర్చేముందు గిరిజన సలహా మండలి (టిఎసి)లో చర్చించకుండా ముఖ్యమంత్రి జగన్ ఏకపక్షంగా ఎలా తీర్మానం చేశారని ప్రశ్నించారు. అసెంబ్లీలో సిఎం జగన్ తీర్మానం ప్రవేశపెట్టి ప్రసంగిస్తున్న సమయంలో గిరిజన ఎమ్మెల్యేలు ఒక్క మాట మాట్లాడకుండా ఉండడానికి తీవ్రంగా ఖండించారు. ఇతర కులాలను ఎస్‌టిల్లో చేర్చాలని నివేదిక ఇచ్చిన ఎస్‌టి కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబు ఏజెన్సీ మైనింగ్ ఏజెంట్ అని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బాబురావు నాయుడు, టిడిపి సీనియర్ నేతలు బొర్రా నాగరాజు, పాండు, జనసేన నేత వి.గంగులయ్య, బిజెపి నేతలు ఉమామహేశ్వరరావు, కూడా కృష్ణారావు, గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ముఖి శేషాద్రి, పలాసి క్రిష్ణరావు, సింహాచలం, కుర్తాడి రామారావు, తదితరులు బంద్ లో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పాలికి లక్కు, సుందరరావు, జెఎసి నాయకులు గంగరాజు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



హుకుంపేటలో మూతపడిన షాపు

ఐటీడీఏ పీవో వాహనం అడ్డగింత..

రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ సందర్భంగా ఐటిడిఎ పిఒ రోణంకి గోపాలక్రిష్ణ వాహనాన్ని సినిమా హాల్ సెంటర్ వద్ద శుక్రవారం గిరిజన నాయకులు అడ్డుకున్నారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బాబురావు నాయుడు, గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పలనర్స, జిల్లా నేత పాలికి లక్కు, జెఎసి నేత రామారావు దొర, టిడిపి నేత బొర్రా నాగరాజు, జనసేన నేత గంగులయ్య తదితరులు పిఒ వాహనం ఎదురుగా రోడ్డుపై పడుకుని అడ్డగించారు. దీంతో పిఒ వాహనం దిగి సుమారు అర కిలోమీటరు దూరం కాలినడకనే ఐటిడిఎ కార్యాలయానికి చేరుకున్నారు. టిడబ్ల్యు డిడి ఐ.కొండలరావుతో పాటు ఇతర అధికారులు కాలినడకన ఐటిడిఎ కార్యాలయానికి చేరుకుని విధులకు హాజరయ్యారు.



పాడేరులో నిలిచిన బస్‌లు

పెదబయలు:మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలు మూతపడ్డాయి. సీపీఎం జిల్లా.కమిటీ నాయకుడు బి.సన్నిబాబు, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పృధిరాజ్ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని తీసుకోవాలన్నారు. వైసిపి నాయకుడు గపారాయి సూరయ్య మాట్లాడుతూ, తీర్మానం రద్దు చేసేవరకు ఉద్యమం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకుడు, మాజి ఎంపిపి, వి , కొండయ్య, జెడ్పీటీసీ కె,బొంజుబాబు, సీఐటీయూ కార్యదర్శి కె.శరబన్న, వైస్ ప్రెసిడెంట్ గంగాదరం, మాజి సర్పంచుల పోరం అధ్యక్షుడు సింహాచలం, ఉద్యోగ సంఘాల మాజీ నాయకులు అప్పారావు, జె ఏ సీ నాయకుడు పోతురాజు, వర్తక సంఘం అధ్యక్షుడు భాస్కర్‌రావు పాల్గొన్నారు.

వైసిపి ఎంపీ, ఎమ్మెల్యేలు వైఖరి తెలపాలి


గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర.

అరకులోయ రూరల్:మండల కేంద్రంలో సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు బంద్‌లో పాల్గొని మద్దతు తెలిపారు. గిరిజన మ్యూజియం, పద్మావతి గార్డెన్, కాఫీ మ్యూజియం మూతపడ్డాయి. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ, సిఎం జగన్మోహన్‌రెడ్డి రాజకీయ లబ్ధి కోసమే అసెంబ్లీలో తీర్మానం చేశారని మండిపడ్డారు. రాయలసీమ ప్రాంతంలో నివసిస్తున్న బీసీ ఏకు బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో ఎలా చేర్చుతారని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు, ఎంపీ, జిల్లా చైర్పర్సన్ వైఖరి తెలపాలని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పొద్దు బాలదేవ్, పెదలబుడు సర్పంచ్ దాసు బాబు, సుంకరమెట్ట సర్పంచ్ చిన్న బాబు, గిరిజన సంఘం మండల కార్యదర్శి పాంగి రామన్న, సిఐటియు జిల్లా కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు, సర్పంచ్‌ల పోరం అధ్యక్షుడు పాడి రమేష్, చినలబుడు సర్పంచ్ ఉపేంద్ర, వైసిపి నాయకులు బాలరాజు, గిరిజన సంఘం మండల నాయకులు కె.రామారావు, టీడిపి నాయకులు సివేరి సురేష్ కుమార్, గిరిజన సంఘం నాయకులు జగన్నాదం, మగ్గన్న, బుజ్జి బాబు పాల్గొన్నారు.

డుంబ్రిగూడ:మండల కేంద్రంలోని మూడు రోడ్ల జంక్షన్ వద్ద గిరిజన సంఘం ఆధ్వర్యంలో రోడ్డుపై జెండాలను ఏర్పాటు చేశారు. స్వచ్ఛందంగా కిరాణా దుకాణాలు, ప్రైవేట్ వాహనాలు,పెట్రోల్ బంక్, యూనియన్ బ్యాంక్ తో పాటు ప్రభుత్వ కార్యాలయాలు మూతపడ్డాయి. చాపరాయి జలపాతం బోసిపోయింది. కించుమండలో గ్రామస్తులు స్వచ్ఛందంగా బంధ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు టి సూర్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి ఎస్ బి పోతురాజు, టిడిపి మండల అధ్యక్షుడు టి.సుబ్బారావు, టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి కే.సుబ్బారావు టిఎన్టియుసి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం.స్వామి, వైసీపీ మండల అధ్యక్షుడు ఎస్.గోపాల్, సీనియర్ నాయకుడు ఎం.శ్రీరాములు బి.సింహాచలం, సిపిఐ మండల కార్యదర్శి కే.సింహాచలం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జి దయానిది, సులోచన ,సర్పంచ్ కోములు,యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఎస్ బాలకృష్ణ, ఎం చంద్రావు,పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు ఎస్ అప్పలరాజు, అల్లూరి యూత్ మండల అధ్యక్ష కార్యదర్శులు కే సూర్య ప్రకాష్, నవసూర్య,గిరిజన సంఘం మండల నాయకుడు పి.సురేష్ కుమార్, పి సత్యనారాయణ పాల్గొన్నారు.

హుకుంపేట: బంద్ కారణంగా సర్వసభ్య సమావేశం రద్దు అయ్యింది. ప్రజా సంఘాల నేతలు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ర్యాలీ చేశారు. బరోడా బ్యాంక్, పెట్రోల్ బ్యాంకు, మూత బడాయి. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర చిన్నంనాయుడు, గిరిజన సంఘం నేతలు టి.కృష్ణారావు, లక్ష్మణ్‌రావు, వైస్ ఎంపీపీ సుడిపల్లి కోండలరావు, సీఐటీయూ నాయకురాలు ఈశ్వరమావతి, టీడీపీ నేతలు కె.సంతోష్ కుమార్,శ్యామ్ పాల్గొన్నారు.

అనంతగిరి:మండల కేంద్రంతో పాటు చిల్లలగెడ్డ పంచాయతీ పరిధి వంకాయపాలేం గ్రామం ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. సాయంత్రం వరకు వాహనాలు నిలిచి పోయాయి. బొర్రా గుహలు మూసివేశారు. జెడ్పిటిసి సభ్యుడు డి.గంగరాజు మాట్లాడుతూ, గిరిజన ఎమ్మెల్యేలు, ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవిబాబులు ప్రజల పక్షాన ఉంటారా గిరిజన ద్రోహులుగా మిగులుతారా తేల్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, సిపిఎం సర్పంచ్ కె.మొస్య. ఎస్.రూతు, టిడిపి సర్పంచ్ జె.అప్పారావు. సిపిఎం మండల కార్యదర్శి ఎస్.నాగులు, గిరిజన సంఘ మండల కార్యదర్శి జె.సుబ్బారావు ఆదివాసి జేఏసీ ఉద్యమకారులు గురుదొర, సన్యాసిరావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.దేవుడు సింహాచలం, కొండబాబు టిడిపి నాయకులు ఆనందు. బుజ్జిబాబు పాల్గొన్నారు



పాడేరులో నిర్మానుష్యంగా రోడ్డు

ముంచింగిపుట్టు:మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కుడలిలో జేఏసీ ఆధ్వర్యంలో మన్యం బంద్ విజయవంతంగా కొనసాగింది. భారీ ర్యాలీ, మానవహారం ఏర్పాటు చేశారు.

పాడేరు: చింతపల్లి మండల కేంద్రంలో గిరిజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోనంగి చిన్నయ్య పడాల్, నాయకులు పాంగి ధనుంజయ్, జీవన్ కష్ణ శ్రీను, నాయుడు, చిరంజీవి, సింహాచలం, రామకష్ణ కార్తీక్ తదితరులు బంద్ నిర్వహణలో పాల్గొన్నారు మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు పై బైఠాయించారు.దింసా నృత్యాలతో ఆదివాసీలు తమ వ్యతిరేకతను వెలిబుచ్చారు.

జి.మాడుగుల:మండల కేంద్రంలో పలు పార్టీల నాయకులు భారీ నిరసన చేపట్టారు. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా షాపులను మూసేశారు. ఈ కార్యక్రమం లో అఖిలపక్ష నాయకులు., గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎస్‌టి జాబితాలో చేరిస్తే గిరిజనులకు తీవ్ర నష్టం

బంద్ ముగింపు సభలో గిరిజన సంఘం నేత అప్పలనర్స

ప్రజాశక్తి-పాడేరు టౌన్: బోయ వాల్మీకిలతో సహా అనుబంద కులాలను ఎస్ టి జాబితాలో చేర్చితే గిరిజనులకు అన్ని విధాలా తీరని నష్టం కలుగుతుందని, అన్ని ప్రయోజనాలను కోల్పోతారని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పలనర్స అన్నారు. శుక్రవారం పాడేరులో జరిగిన రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ, 2017లో బోయ వాల్మీకిలను ఎస్‌టి జాబితాలో నాడు టిడిపి ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేస్తే వైసిపి, బిజెపి సహ అన్ని పార్టీలు ఏకపక్షంగా మద్దతు తెలిపిందని, నేడు వైసిపి ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని టిడిపి మద్దతిస్తోందని దీనిని గిరిజనులు గమనించాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులు రోడ్డుపైకి వచ్చి గిరిజనుల తరఫున పోరాడటం మంచిదే, అదే సమయంలో ఆయా పార్టీల అధినేతల ముందు పోరాడి గిరిజనుల పక్షాన నిలబడాలన్నారు. రాష్ట్రంలో ఆయాచోట్ల సెటిలర్స్ రాజకీయ పెత్తనం చేస్తున్నారని, గిరిజన ప్రాంతంలో కూడా అదే పరిస్థితి నెలకొనే ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అసలైన గిరిజనులు ఎంపి, ఎమ్మెల్యేలు తదితర రాజకీయ పదవులకు పోటీ చేసే, అనుభవించే అవకాశాలు కోల్పోతారని అన్నారు.



సభలో మాట్లాడుతున్న అప్పల నర్స

రంపచోడవరం ఏజెన్సీలో..

ప్రజాశక్తి- రంపచోడవరం :రంపచోడవరం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఉదయం 6 గంటల నుండే బంద్ కార్యక్రమం చేపట్టారు. బంద్ నేపథ్యంలో మండల కేంద్రం నిర్మానుష్యంగా మారింది. గిరిజనులు పెద్ద సంఖ్యలో మారేడుమిల్లి రోడ్డు, గోకవరం రోడ్డు, జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించడంతో పోక్స్ పేట రోడ్డు మీదగా రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజానాట్యమండలి డప్పు వాయిద్యాలు చూపర్లను ఆకట్టుకున్నాయి. మన్యం బంద్‌కు సహకరించాలని ఐటిడిఎ కార్యాలయానికి వెళ్లగా, గేట్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడే బైఠాయించి ఆందోళన చేపట్టారు. తమను లోపలకు పంపించాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు డిమాండ్ చేశారు. అయితే ఐటిడిఎ లోపల జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే ఉన్నారని చెప్పడంతో వాళ్ళు బయటకు వచ్చి ఐటిడిఎ కార్యాలయాన్ని మూసివేయాలని ఆందోళనకారులు కోరారు. ఈ సమయంలో లోతా రామారావు, పోలీసులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. దీంతో రామారావును అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించగా, తీవ్రంగా ప్రతిఘటించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం తన నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, ఆదివాసీ జెఎసి నాయకులు చిన్నబాబు, రమేష్, సీతం శెట్టి వెంకటేశ్వరరావు, కంగాల శ్రీనివాసు, కోసు లచ్చన్న దొర, బుల్లి దొర, ఎం.వాణిశ్రీ, తీగల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి : మారేడుమిల్లి మండలం పోలీస్ స్టేషన్ కూడలిలో మండలంలోని 12 పంచాయతీలకు చెందిన గిరిజనులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఉదయం 6 గంటల నుండి ఎటువంటి వాహనాలు వెళ్లకుండా రోడ్డుపైనే బైఠాయించారు. బంద్ నేపథ్యంలో పర్యాటక ప్రదేశాలు తెరుచుకోలేదు. ఈ సందర్భంగా సిపిఎం ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ బెంతు ఒరియా, బోయ వాల్మీకి తెగలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి సిపిఎం పూర్తిగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే వైసీపీ ప్రభుత్వంపై విల్లంబులు ఎక్కు పెట్టవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గురుకు శేషు కుమార్, సర్పంచ్‌లు కుండ్ల ప్రభాకర్ రెడ్డి, వెలుగోరి చిన్న లచ్చిరెడ్డి, ఈతపల్లి మల్లేశ్వరి, సర్పంచ్ సార్ల రమాదేవి, సాధల ప్రేమ్ కుమార్ రెడ్డి, గిరిజన సంఘం, జెఎసి నాయకులు విజయలక్ష్మి, సార్ల మంగి రెడ్డి, ఈతపల్లి సత్యనారాయణ, ఈతపల్లి సిరిమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండల కేంద్రంలో గిరిజనులు పెద్ద సంఖ్యలో రాజవొమ్మంగి, కింద్ర రింగ్ రోడ్ జంక్షన్, జడ్డంగి జాతీయ రహదారిపై ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకు బైఠాయించారు. దీంతో ఏలేశ్వరం-రాజవొమ్మంగి ప్రధాన రహదారిపై వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం, ఆదివాసీ జేఏసీ, యుటిఎఫ్, సిఐటియు నాయకులు కొండ్ల సూరిబాబు, కె జగన్నాధం, వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు, రామకృష్ణ, టి అబ్బాయి, గొల్లపూడి పెద్దిరాజు, ఎస్ అచ్చారావు, రాంబాబు, వి.అప్పారావు, ఏ.వెంకటరమణ మోహనరావు, బి.కృష్ణ, డి.పైడిమల్లు, పి.రమణ, సర్పంచ్‌లు జి రమణి, ఎ.శుభలక్ష్మి, ఎం.గణలక్ష్మి పాల్గొన్నారు.



రంపచోడవరంలో

చింతూరు : చింతూరు ఏజెన్సీలో బంద్ జయప్రదమైంది. మండలంలోని ఏడుగురాళ్లపల్లి జాతీయ రహదారి-30పై ఉదయం 6 గంటల ఆదివాసీ జెఎసి, గిరిజన సంఘం నాయకులు బైఠాయించారు. దీంతో వాహనాలు రోడ్లపై స్తంభించిపోయాయి. భద్రాచలం, రాజమహేంద్రవరం, విశాఖపట్నం, సీలేరు, కాకినాడ, చత్తీస్‌ఘడ్, ఒరిస్సా, హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ఎడమ సుబ్బమ్మ. కారం నాగేష్. సుబ్బారావు. మొట్టు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక : మండలంలో బంద్ జయప్రదమైంది. ఈ సందర్భంగా ఎటపాక, నెల్లిపాక, లక్ష్మీపురం వద్ద జాతీయ రహదారులపై గిరిజన సంఘం, ఆదివాసీ జెసిఎ ఆధ్వర్యాన బైఠాయించడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. గిరిజనులకు ద్రోహం చేస్తూ ప్రభుత్వం చేసిన తీర్మానానికి వ్యతిరేకంగా ఆదివాసీ ఎమ్మెల్యేలు పోరాడాలని, లేదంటే జాతి ద్రోహులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పెనుబల్లి కుమారి, ఎంపీటీసీలు పాయం దేవి, సోయం వెంకట రమణ, సర్పంచ్‌లు బొర్రా అలివేలు, కొర్సా భద్రమ్మ, గిరిజన సంఘం నాయకులు కాకా అర్జున్ దొర, సొందే రామారావు, బుద్ధుల భద్రయ్య, సిపిఎం మండల కార్యదర్శి ఐవి, నాయకులు డేగల మాధవరావు, పులుసు బాలకృష్ణ, అకిశెట్టి రాము, టీడీపీ నాయకులు పుట్టి రమేష్, వల్లభనేని చందు పాల్గొన్నారు.

విఆర్.పురం : మండలంలోని పలు గ్రామాల నుండి గిరిజనులు మండల కేంద్రం రేఖపల్లి జంక్షన్‌కు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం 5 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు రేఖపల్లి జంక్షన్ వద్ద బంద్ నిర్వహించారు. వర్తకులు, ఆటో వాలాలు బంద్‌కు సహకరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్, నాయకులు ప్రదీప్ కుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనం సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, నాయకులు పంక్ సత్తిబాబు, వడ్లాది రమేష్, సోడి మల్లయ్య, హజరత్, ఎంపీపీ కారం లక్ష్మి, జడ్పిటిసి వాళ్ల రంగారెడ్డి, సర్పంచులు వెట్టి లక్ష్మి, పూనెం సరోజినీ, కారం బుచ్చమ్మ, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, రత్తయ్య యుటిఎఫ్ నాయకులు సోడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కూనవరం : అసెంబ్లీ సాక్షిగా బెంతు, ఒరియా వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చుతూ గిరిజనులకు అన్యాయం జరుగుతుంటే అసెంబ్లీలో ఉన్న ఏడుగురు గిరిజన ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ, మౌనం వహించడం తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్టే అవుతుందని ఆదివాసీ జెఎసి నాయకులు ఆరోపించారు.



మారేడుమిల్లిలో రోడ్డుపై బైఠాయించిన నేతలు

మన్యం బంద్ సందర్భంగా రోడ్లపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం, జెఎసి, సిపిఎం, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

కొయ్యూరు: అఖిలపక్షం ఆధ్వర్యంలో కొయ్యూరులో బంద్ విజయవంతమైంది. ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి, రాస్తారోకో చేపట్టారు. మండలంలోని మరిపాలెం వద్ద పోలీసులకు, జేఏసీ నాయకులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. అనంతరం గిరిజన సంఘం, ఉద్యోగ సంఘ నాయకులు నడిరోడ్డు పైనే భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నేతలు ఎస్.సూరిబాబు, వరలక్ష్మి, వై.అప్పలనాయుడు, పాంగి బుజ్జిబాబు, తోట దొరబాబు, జి సత్యనారాయణ, ఎంవిఎస్ ప్రసాదు, కురిజి శ్రీను, పాంగిరాజు చిన్నారావు, పాడిలోవరాజు, కాకర గంగరాజు పాల్గొన్నారు.

సీలేరు : గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో పాటు దారకొండ, సీలేరులో బంద్ విజయవంతమైంది. స్వచ్ఛందంగా వ్యాపారులు దుకాణాలు మూసివేశారు. సీలేరు, ధారకొండ గ్రామాల్లో పెద్ద ఎత్తున ర్యాలీలు చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోటేశ్వరరావు, సిపిఐ నాయకులు సుంకర విష్ణుమూర్తి, ఆదివాసీ నాయకులు కూడా ఆనందు, మనోజ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజాభిప్రాయ సేకరణకు ఏర్పాట్లు



వేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్ఐ రామకృష్ణ

ప్రజాశక్తి -సీలేరు

జీకే వీధి మండలం సీలేరులో పంపు స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మాణంపై ఏప్రిల్ 1న జరగనున్న ప్రజా అభిప్రాయ సేకరణకు స్థానిక క్రీడా మైదానంలో ఏపీ జెన్కో అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. వేదిక ప్రాంగణం పరిసరాల్లో కర్రలతో బారికేట్లు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. సుమారు 20 గ్రామాల నుంచి ప్రజాప్రతినిధులు, ప్రజలు ప్రజా అభిప్రాయానికి హాజరుకానున్న తరుణంలో వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా మంచినీరు, వైద్యం తదితర వసతులను ఎన్విరాన్మెంట్ వింగ్ ఈఈ సివిల్ రత్నకుమార్, ఏడిఈ పైడిరాజు పర్యవేక్షణలో ఏర్పాటు చేస్తున్నారు. ఏర్పాట్లను ఎస్ఇ సివిల్ కేకేవి.ప్రశాంత్ కుమార్, ఈఈ ప్రభాకర్, ఏడిఇ అప్పలనాయుడు, ఏఈ సురేష్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సుమారు 2500 మంది కార్యక్రమానికి హాజరవుతున్న తరుణంలో వారికి భోజనం ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక ఎస్ఐ రామకృష్ణ సభా ప్రాంగణాన్ని శుక్రవారం పరిశీలించారు.

జెఎసి నాయకులతో ఎస్ఐ చర్చలు

పంపు స్టోరేజ్ ప్రాజెక్టుపై శనివారం ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతున్న నేపథ్యంలో జేఏసీ నాయకులను పోలీసు స్టేషన్‌కు పిలుపించుకొని ఎస్సై రామకృష్ణ వారితో పలు అంశాలపై చర్చించారు. ప్రాజెక్టు నిర్మాణాన్ని వ్యతిరేకించకుండా సామరస్యంగా మీ సమస్యలను అధికారుల ముందు ఉంచాలని జెఎసి నాయకులకు ఎస్సై సూచించారు. ప్రజా అభిప్రాయ సేభకరణ శాంతియుతంగా జరిగేలా అందరూ సహకరించాలని కోరారు.

నిర్వాసితులకు అన్యాయం జరగనివ్వం

ఒడ్డుగూడెం గ్రామసభలో తహశీల్దారు శ్రీధర్

ప్రజాశక్తి -విఆర్ పురం

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఏ ఒక్క నిర్వాసితునికి అన్యాయం జరగకుండా చూడటమే తమ బాధ్యత అని తహశీల్దారు ఎం.శ్రీధర్ తెలిపారు. పోలవరం ఆర్ అండ్ ఆర్ గ్రామసభ మండలంలోని ఒడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధి సాయిబాబా గుడి వద్ద సర్పంచ్ నరసమ్మ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. నిర్వాసిత కుటుంబాల లిస్ట్‌ను వాలంటీర్లు కస్టర్లవారీగా చదివి వినిపించారు. ఈ లిస్ట్‌ల్లో నిర్వాసిత కుటుంబాల పేర్లుగాని, వారి వివరాలుగాని తప్పుగా ఉంటే ఒడ్డుగూడెం పంచాయతీ కార్యదర్శి స్వరూప రెడ్డి వద్ద మార్పులు చేర్పులు చేసుకోవాలని తహశీల్దారు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దారు, ఎంపీపీ కారం లక్ష్మి, జెడ్పిటిసి వాళ్ల రంగారెడ్డి మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి కటాఫ్ డేట్ 2022 నవంబర్ 18గా నిర్ణయించారని, ఆ రోజుకు 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి అర్హులని పేర్కొన్నారు. 950 నిర్వాసిత కుటుంబాలకు నష్టపరిహారం, అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చిన తర్వాతే తరలింపు ఉంటుందని చెప్పారు. ఆర్‌ఆర్ కమిటీ మెంబర్ వి.గాంధీబాబు మాట్లాడుతూ నిర్వాసితులందరూ కలిసికట్టుగా రాజకీయ పార్టీలకు అతీతంగా ఉండి గ్రామ సభలు సక్రమంగా జరిగే విధంగా చూసుకోవాలని సూచించారు. వివాదాలకు పాల్పడవద్దని, అలా చేస్తే నష్టపోయేది నిర్వాసితులేనని, అడగవచ్చుగాని, విషయం పక్కదోవ పట్టే విధంగా ఉండకూడదని సూచించారు. ప్రభుత్వం కేటాయించిన పునరావాస కేంద్రంలో ఇంటి నిర్మాణానికి నిర్వాసితులే ఒక కమిటీగా ఏర్పడి అక్కడి స్థితిగతులను చూసుకోవాలని తెలిపారు. ఈ గ్రామసభలో ఆర్‌ఐలు రామకృష్ణ, యేసుబాబు, పంచాయతీ కార్యదర్శి స్వరూప రెడ్డి, ఎంపీటీసీ, ఉపసర్పంచ్, విఆర్ఒ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహశీల్దారు శ్రీధర్

అనంతగిరిలో వడగళ్ల వాన



అనంతగిరిలో కురుస్తున్న వర్షం

ప్రజాశక్తి-అనంతగిరి: మండలంలోని అనంతగిరి, డమ్ముకు, .శివలింగపురం, కాశీపట్నం తదితర ప్రాంతాలలో వడగళ్ల వాన కురిసింది. ఒక్కసారిగా ఆకాశం నల్ల మబ్బులు కమ్మింది. ఘాట్ రోడ్డుపై వరద నీరు చేరింది.

అదుపు తప్పిన బైక్ : వ్యక్తి మృతి

ప్రజాశక్తి-జి.మాడుగుల: ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో గేమిలి పంచాయతీ రామచంద్రపురం గ్రామంలో చోటు చేసుకుంది. అదే గ్రామానికి చెందిన లకే కొండదొర(25) ద్విచక్ర వాహనంపై రామచంద్రపురం గ్రామానికి వెళుతుండగా గ్రామ సమీపంలో బైకు అదుపు తప్పి కరెంట్ స్తంభాన్ని ఢీకొంది. దీంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

గీతం ప్రవేశపరీక్ష 'గ్యాట్ -2023' ప్రారంభం

ప్రజాశక్తి- మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశాలకు జాతీయస్థాయి ప్రవేశపరీక్ష గ్యాట్-2023 శుక్రవారం ప్రారంభమైంది. అండమాన్ నికోబార్ దీవులతో సహ దేశవ్యాప్తంగా 139 కేంద్రాలలో ఏప్రిల్ 3వ తేదీ వరకు నాలుగు రోజులపాటు గీతం ప్రవేశపరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నారు. 2023 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్ (బిటెక్, ఎమ్‌టెక్), ఫార్మశీ (బి.ఫార్మశీ, ఎమ్.ఫార్మశీ), ఎమ్ఆర్క్, మేనేజ్‌మెంట్, లా, సైన్స్, హ్యూమానిటీస్, నర్సింగ్ పారామెడికల్ కోర్సులలో ప్రవేశానికి ఈ పరీక్ష నిర్వహిస్తున్నారు. శుక్రవారం విశాఖలోని గీతం పరీక్షా కేంద్రంలో గీతం ప్రో వైస్ ఛాన్సలర్లు ప్రొఫెసర్ వై.గౌతమరావు, ప్రొఫెసర్ జయశంకర్ వారియర్ ఆన్‌లైన్ ప్రశ్నపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీతం విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న 153 పిజి, యుజి కోర్సులలో ప్రవేశానికి ఈ ఉమ్మడి ప్రవేశ పరీక్ష రాయవలసి ఉంటుందన్నారు.

ప్రతిభగల విద్యార్థులను పెద్దఎత్తున ప్రోత్సహించడానికి విద్యార్థులకు ప్రతిభ స్కాలర్‌షిప్‌లను అందిస్తున్నట్లు ప్రకటించారు. గీతం ప్రవేశ పరీక్షలో, జేఈఈ మెయిన్ జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో, ఎపి ఇఎపి సెట్, తెలంగాణ ఎంసెట్ ప్రవేశ పరీక్షలతో పాటు జాతీయస్థాయి పోటీ పరీక్షలలో ర్యాంకులు సాధించిన వారికి ఫీజులో రాయితీ అందిస్తామన్నారు. క్రీడలలో ప్రతిభ కనబరిచిన వారికి గీతం ప్రవేశాలలో ప్రాధాన్యతతో పాటు స్కాలర్‌షిప్ అందచేస్తున్నామని తెలిపారు.

గీతంలో అంతర్జాతీయ విద్యార్థుల సందడి

ప్రజాశక్తి- మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సుల అభ్యసిస్తున్న విదేశీ విద్యార్థుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ విద్యార్థుల యువజనోత్సవం 'సంయుక్త-23' బాలయోగి కళాప్రాంగణంలో శుక్రవారం అట్టహసంగా ప్రారంభమైంది. ఈ యువజనోత్సవంలో రాష్ట్రంలోని వివిధ విద్యాలయాలకు చెందిన విదేశీ విద్యార్థులు సంగీత, నృత్య కార్యక్రమాలతో సందడి చేశారు. సంయుక్త యువజనోత్సవంలో నేపాలీ, రువాండ దేశాల విద్యార్థులు సంగీత నృత్యాలు, గీతం, కెఎల్ వర్సిటీ విద్యార్థుల ర్యాంప్‌వాక్, వివిధ దేశాల విద్యార్థుల సామూహిక నృత్యాలు అలరించాయి. విదేశీ వంటకాలతో ఫుడ్‌ఫెస్టివల్‌ను నిర్వహించారు. గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ పాల్గొన్నారు. ప్రోవైస్ ఛాన్సలర్ (క్యాంపస్ లైఫ్) ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ స్టడీ ఇండియా కార్యక్రమం ద్వారా గీతంలో ప్రవేశాలు పొందిన విదేశీ విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై రాణించడం పట్ల అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.పి.కిషన్ పాల్గొన్నారు.

మన్యం బంద్ విజయవంతం



అరకులోయలో



నిర్మానుష్యంగా పాడేరు ఐటిడిఎ కార్యాలయం



ముంచంగిపుట్టులో..



చింతపల్లిలో

బోయ/వాల్మీకి, బెంతులను ఎస్‌టి జాబితాలో చేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని నిరసిస్తూ శుక్రవారం గిరిజన సంఘం పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త బంద్ అల్లూరి సీతారామరాజు జిల్లాలో సంపూర్ణ విజయవంతమైంది. అన్ని మండలాల్లో బంద్‌ను నిర్వహించి గిరిజనులు తమ ఐక్యతను చాటి చెప్పారు. ఏపీ గిరిజన సంఘం, ఆదివాసీ జేఏసీ, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం, పలు పార్టీల ఆధ్వర్యంలో ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టారు. ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచి పోయాయి. కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, పాఠశాలలతోపాటు దాదాపు అన్ని మండల కేంద్రాలు, ముఖ్యకూడళ్లలో హోటళ్లు, వర్తక వాణిజ్య సంస్థలన్నీ మూతపడ్డాయి.



చింతూరులో



డుంబ్రిగుడలో...



బంద్‌తో వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో నడిచి వెళుతున్న పిఒ



రాజవొమ్మంగిలో...



హుకుంపేటలో...



విఆర్.పురంలో...



జి.మాడుగులలో...



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

చలో ఢిల్లీ పోస్టరు ఆవిష్కరణ

ప్రజాశక్తి-చింతూరు : కేంద్ర ప్రభుత్వ కార్మిక. కర్షక వ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 5న చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ. స్థానిక జిసిసి హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) కార్యాలయం వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్, వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు, కనీస పెన్షన్ రూ.10వేలు ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి, కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, స్కీం వర్కర్లు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, టైం స్కేల్, డైలీవేజ్ కంటింజెంట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, సిపిఎస్ రద్దు చేసి, ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పోడియం లక్ష్మణ్, నాయకులు బి.దిలీప్, టి.లక్ష్మయ్య, కొమరయ్య, స్వామి, హమాలీ వర్కర్లు సాయి, చిట్టిబాబు, సోడి రాము, చిచ్చడి నాగు, కారం ముత్తయ్య, ఎం.రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో విద్యకు పెద్దపీట

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విద్యా రంగానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. కెఎల్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్‌లలో ప్రవేశం కోసం జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షా ఫలితాలను శుక్రవారం ఆయన విడుదల చేశారు. స్థానిక డాల్ఫిన్ హోటల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మెరిట్ ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఉన్నత విద్యా రంగంలో విద్యార్థులు అభివృద్ధి సాధించాలని, పరిశోధనల వైపు దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. నైపుణ్యాభివృద్ధికి రాష్ట్రంలో 194 స్కిల్ హబ్‌లు ఏర్పాటు చేశామని ఆయన తెలియజేశారు. కెఎల్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్‌లలో ఇంజినీరింగ్, డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశానికి ప్రతి ఏటా జాతీయ స్థాయిలో మెరిట్ విద్యార్థులను ప్రోత్సాహించేందుకు ప్రవేశ పరీక్ష ద్వారా ఏటా రూ.100 కోట్లను స్కాలర్‌షిప్‌లుగా ఇవ్వడం అభినందనీయమన్నారు.

యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు మాట్లాడుతూ మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. 17 సంవత్సరాలుగా 100 శాతం ప్లేస్‌మెంట్స్ సాధిస్తున్నామని, ఈ ఏడాది 60 లక్షల రూపాయల వార్షిక ప్యాకేజీని సాధించిన విద్యార్థులు కూడా ఉన్నారని వెల్లడించారు.

శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఫిబ్రవరి 20 నుంచి మార్చి 31 వరకూ హుండీలో వచ్చిన నగదు, బంగారం, వెండి మొదలగు కానుకలను శుక్రవారం లెక్కించారు అందులో నగదు హుండీ ద్వారా రూ.28,56,321, అన్నదానం హుండీ ద్వారా రూ.15.398 వచ్చింది. అదే విధంగా బంగారం, వెండి కానుకులూ వచ్చాయి. అమెరికన్ డాలర్లు 47, అరబ్ దిర్హామ్స్ 500 విరాళంగా వచ్చాయి. లెక్కింపు కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్, కార్యనిర్వాహణాధికారి కె.రమేష్ నాయుడు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ కె.సింహాచలం, ధర్మకర్తలు బొదిలపాటి సత్య రూపవాణి, బి.వెంకటరత్నం ఎన్ఎస్ఎస్.సుబ్రహ్మణ్యం, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి వి.రాంబాబు, జగన్నాథ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి.రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

అలాగే శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం (శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం దత్తత దేవాలయం) హుండీ లెక్కింపులో రూ.5,59,376 నగదు వచ్చిందని రమేష్ నాయుడు తెలిపారు.

బెర్తులు పిపిపిలోకి.. భూములు లీజుల్లోకి..

రూ.వేల కోట్ల విలువైన వైజాగ్ పోర్టు 7500 ఎకరాలపై కార్పొరేట్ల కన్ను
ఒక్కొక్కటిగా బెర్తులన్నీ ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగింత

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ పోర్టు ట్రస్ట్ (విపిటి) తన సార్థక ప్రభుత్వ రంగ పోర్టు స్థానాన్ని నెమ్మదిగా కోల్పోయే ప్రమాదం దాదాపు దాపురించింది. 'ల్యాండ్ లార్డ్' హోదా పేరుతో వేల ఎకరాలు, కార్గో హేండ్లింగ్ బెర్తులు ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. పోర్టులో 29 బెర్తులున్నాయి. దీంట్లో ఎస్‌పిఎం ఆయిల్ బెర్తును తీసెయ్యగా మిగతా 28లో 8 బెర్తులను 2023 వరకూ పోర్టు యాజమాన్యం పిపిపిలో ఇచ్చేసింది. త్వరలో మరో 5 బెర్తులను పిపిపికి పిలుస్తున్నారు. ఇదిలా ఉండగా.. లీజుకివ్వడం అంటే ప్రైవేటీకరణ కాదని తాజా మాజీ పోర్టు ఛైర్మన్ కె.రామ్మోహనరావు శుక్రవారం మీడియా సమావేశంలో వెల్లడించడం గమనార్హం.



విశాఖ పోర్టు (ఫైల్ ఫొటో)

పెట్టుబడి కోసమేనా ?

ప్రైవేట్ పోర్టులతో పోటీకి తట్టుకుని నిలబడాలంటే పెట్టుబడులు, టెక్నాలజీ అవసరమని పోర్టు అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి అత్యధిక బెర్తులు పోర్టు ఆధీనం నుంచి బయటకు వెళ్లిపోతున్న నేటి పరిస్థితుల్లో పెట్టుబడులు సంగతేమోగానీ కార్పొరేట్ల చేతుల్లోకి బెర్తులు వెళ్లిపోయి వారికి పోర్టుమీద నియంత్రణ పూర్తిగా వస్తోంది. బెర్తుల్లో ఉద్యోగుల సంఖ్యను కూడా ఆపరేటర్లు తగ్గించేయడం లేదా సరైన వేతనాలు కూడా ఇవ్వకుండా చాకిరీ చేయించుకునే పరిస్థితి రానుంది. పోర్టులోని సుమారు 8కి పైగా బెర్తుల్లో వందల సంఖ్యలో ఉండే కార్మికులకు కనీసం రూ.18 వేలు జీతం రాని పరిస్థితి ఉంది. ఈ బెర్తులన్నీ పిపిపి పేర జారిపోతే ఈ బెర్తుల్లో పోర్టుకు చెందిన రెగ్యులర్ ఉద్యోగులను మిగతా చోట్ల సర్దుబాటు చేయడమో లేదంటే అక్కడే ప్రైవేట్ ఆపరేటర్ల పెత్తనం కింద నలిగిపోవడమో తప్పనిసరని ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారు. అదానీ బెర్తును (ఈక్యూ-1), వెస్ట్ క్యూ - 6 బెర్తును పోర్టు స్వాధీనం చేసుకున్నాక కొన్ని నెలల పాటు పోర్టు నడిపినందున రూ.కోట్లలో లాభాలు వచ్చాయి. ఈ ప్రక్రియ కొనసాగుతుండగానే ఒఅండ్ఎం కింద ఈ రెండు బెర్తులనూ పోర్టు యాజమాన్యం ఇచ్చేసింది. పోర్టు హైస్కూలు, ఆసుపత్రికి కూడా టెండర్లను పిలిచిన సంగతి తెలిసిందే.

భూములకు ఎసరు ?

విశాఖ నగరం చుట్టుపక్కలా పోర్టుకు చెందిన సుమారు 7500 ఎకరాలున్నట్లు తాజా మాజీ పోర్టు ఛైర్మన్ కె.రామ్మోహనరావు స్వయంగా వెల్లడించారు. ఇవన్నీ లీజు ప్రక్రియకు లోనుకావాల్సిందే. సుమారు రూ.లక్ష కోట్లకు పైగా విలువ కలిగిన ఈ భూములన్నీ రైల్వే లైన్ల పక్కన, నగరం నడిబొడ్డున ఉన్నాయి. సముద్ర తీరం, లోపల కూడా పోర్టు భూములున్నాయి. బెర్తులు పిపిపికి ఇస్తేనే ఆపరేటర్లు కార్గో (సరుకుల రాకపోకల) పట్ల ఆసక్తిగా ఉంటారని, పక్కనే ఉన్న అదానీ గంగవరం ప్రైవేట్ పోర్టు కంటే ధీటుగా ప్రగతి సాధించగలమని అధికారులు చెబుతున్నారు. మరోపక్క భూముల లీజుల వ్యవహారం విశాఖ పోర్టు పరిధిలో జరగలేదన్నది పోర్టు యాజమాన్యంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర పోర్టులు మంత్రిత్వశాఖ (ట్యాంప్) నిబంధనలకు శాలిగ్రాంపురంలో 8 ఎకరాలను ఇచ్చి ఉంటే రూ.500 కోట్ల వరకూ వచ్చేదని, కేవలం రూ.125 కోట్లకే పోర్టు యాజమాన్యం ఇవ్వడంపై సర్వత్రా చర్చ సాగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరం 2022-2023లో రూ.73.75 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేసి రూ.1700 కోట్ల ఆదాయాన్ని విపిటి ఆర్జించడం గొప్ప విషయమే అయినా.. నేటికీ ప్రైవేటు కత్తి వేలాడుతోంది.

ట్రైబల్ సెల్ బలోపేతానికి కృషి చేయండి

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ట్రైబల్ సెల్‌ను బలోపేతం చేసి రోగులకు మెరుగైన సేవలు అందించడానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి విడదల రజని అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణతో విజయవాడలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ట్రైబల్ సెల్‌కు సంబంధించి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడేరు, అరుకులో కొత్తగా బ్లడ్ బ్యాంకులు నిర్మించాలని ఆదేశించారు. కెజిహెచ్‌లో ఎన్ఐసియు ను అభివృద్ధి చేసి, అదనపు ఎస్ఎన్‌సియు నిర్మించాలన్నారు. జిల్లా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ ట్రైబల్ సెల్‌కు ఖరీదైన మందుల కొనుగోలుకు, కాంట్రాస్ట్ స్కాన్ చేయడానికి నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. అంబులెన్సుల సంఖ్యను పెంచాలన్నారు. అరుదైన రక్త నమూనాలకు సంబంధించిన సమస్యలను మంత్రికి వివరించారు. సమావేశంలో కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జగదీశ్వరరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ రమేష్ కిషోర్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న విశాఖ కలెక్టర్ మల్లికార్జున



తనిఖీలు నిర్వహిస్తున్న జమాల్ బాషా

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-రాజవొమ్మంగి : విధుల పట్ల సిబ్బంది అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి జమాల్ బాషా హెచ్చరించారు. శుక్రవారం ఆయన మండలంలోని జడ్డంగి, రాజవొమ్మంగి, లాగరాయి పిహెచ్‌సిల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు, పీహెచ్సీల్లో రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. సౌకర్యాలు, రికార్డులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. పిహెచ్‌సిలకు వచ్చే రోగుల పట్ల సిబ్బంది ప్రేమగా మెలగాలని, సకాలంలో వైద్య సేవలు అందించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. పీహెచ్సీలో మందులు, డెలివరీలు, వెయిటింగ్ హాల్, ఓపి, ఇతర సేవలు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మండలంలో మాతా శిశు మరణాలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా పీహెచ్సీల వైద్యాధికారులు సుజి, యామినిప్రియ, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, హెచ్వీ రమణ, స్టాఫ్ నర్స్ శిరీష, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బైక్ మెకానిక్ షాపు దగ్ధం

ప్రజాశక్తి-కొయ్యూరు : కొయ్యూరు మండలం రాజేంద్రపాలెంలో రామకృష్ణకు చెందిన బైక్ మెకానిక్ షాపు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో షాపు దగ్ధమైంది. పలు ద్విచక్ర వాహనాలు కాలిపోయాయి. సుమారు లక్ష రూపాయలు వరకు ఆస్తి నష్టం సంభవించిందని బాధితుడు రామకృష్ణ వాపోయాడు. ఇటీవల తమకు బైక్ యాక్సిడెంట్ జరిగిందని, ఇంతలోనే తన షాపుకు ఎవరో నిప్పు పెట్టారని, ప్రభుత్వం, దాతలు తనను ఆదుకోవాలని బాధితులు రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.



పరీక్షా సామగ్రి అందజేస్తున్న హెచ్ఎం శైలజ

విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-రాజవొమ్మంగి : మండలంలోని జడ్డంగి ఆశ్రమ బాలికల పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిలకు పాఠశాల హెచ్ఎం శైలజ, సిబ్బంది పరీక్ష రాసేందుకు అవసరమైన మెటీరియల్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం శైలజ మాట్లాడుతూ, ఏప్రిల్ 3 నుండి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వార్డెన్ కె .కన్నయ్యమ్మ, ఉపాధ్యాయులు కె శ్రీదేవి, ఎస్ సుజాత ఆర్ వినయ, శాంతి, సత్యనారాయణ రెడ్డి, లక్ష్మమ్మ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.